# సరికొత్త పాతకథ

ఆనందకృష్ణ

"మొదటి చూపులోనే ప్రేమ ఏమిటి? ఉత్త వట్టిదికాని! ఎవరినో చూడటమూ, పరిచయం చేసుకోవడమూ, చివరికి వివాహం చేసుకోవడమూనూ, లేకపోతే నిరాకరించి పోవడమూనూ. ఇవన్నీ ఎప్పటికప్పటికి క్రొత్తవి, ఇంతలోనే పాతవి. ఇటువంటివి ఎన్ని వినాం కాదు? అయినా నాకు తెలీక అడుగుతానూ, ఆ పిల్లలో ఏమి విశేషం కనిపించి అంత వలచి చేసుకున్నాడూ అని. బి. ఏ. వరకు ఎంతమంది చదువుకోలేదూ? అయినా అమ్మా నాన్నా ఎందుకు చెప్పారో అన్నైనా విన్నాడా? తెలిసొస్తుందిలే వాడికి. మనకెందుకు?" అని అన్నాడు శ్రీనివాసాన్ని గురించి గోపాలరావు శాస్త్రితోటి.

"పోనీలేరా! వాడి గొడవ మనకెందుకు? వాడికి నచ్చింది చేసుకున్నాడు. ఎవడికి వాడి పెళ్ళాం నచ్చితే ఇంక బాధే ఉండదు కదురా! వాడికి నచ్చిన గంగలో వాడు మునిగేడు. స్నేహితుడు పిలిచాడని పెళ్ళాం లక్షణంగా మద్రాసోపేతంగా ఫోంచేసి తిరిగి వచ్చాం." అన్నాడు అదో మాస్తరుగా రామశాస్త్రి. ఇంతలో వాళ్ళ నాన్నగారు ఎడ్వకేట భీమశంకరంగారు కోర్టునుంచి కల్లయింట్ల గుంపునొకదానిని వెంటబెట్టుకొని రావడం చూచి గోపాలరావు "ఇక పదరా! కాస్సేపు టెన్నిస్ అయినా ఆడుకుందాము. వారుగో! మా నాన్నగారు" అన్నాడు శాస్త్రితోటి. ఇద్దరూ ఇంట్లోనుంచి వీధిలోకి పడి శాంతి నివాస్ మీదుగా హిందూ సమాజ్ టెన్నిస్ కోర్టుకై నడిచి పోయారు.




ఇటూ అటూ చూసి ఎక్కడా చోటు లేకపోవడంచేత ఆ అమ్మాయి రాఘవ ప్రక్కనే వచ్చికూర్చుంది.

* * *

గోపాలం ఎమ్. ఏ. ప్యాసయ్యాడు. ఉదర పోషణార్థం ఉద్యోగధారణం అన్న అవసరం లేకపోబట్టి 'మా గోపాలం బహుమంచివాడు.' అని అనిపించుకోవడం కోసం "పెళ్ళికూతురు" అన్వేషణలో నిమగ్నుడయ్యాడు. అప్పటికి ఎన్నో సంబంధాలు చూసేడు. అయినా ప్రతీమనిషికీ ఎక్కడో ఒకచోట ఏదో ఓ వంక కన్పిస్తూనే ఉండేది. మనిషి అందగాడి కిందనే లెక్క. అయిదు అడుగుల ఆరంగుళాలపొడవు, అందుకుతగ్గ లావు, చూడగానే చురుకువాడనిపించే చామనఛాయ మొహం, "ఐ. ఏ. ఎస్. కాడుగదా ఈ పిల్లవాడు కొంపతీసి" అని భయపెడుతుంటాడు. అతన్ని గురించి అందరూ మెచ్చుకొనే మంచి లక్షణాల్లో ముఖ్యమయినది అతనికి అమ్మాయిలంటే మహా భిడియం అన్న సంగతి. యూనివర్సిటీలో అతను చదువుతున్న రోజుల్లో ఎంతోమంది అమ్మాయిలు రెండుజడలవాళ్ళూ, క్రేపుచీరలవాళ్ళూ, వాళ్ళకువాళ్ళే అవకాశమూ, చనువూ, కలిపించుకొని ఇతనితో పరిచయం పెంపొందించుకోవాలనుకొన్నా ఇతగాడి భిడియం వల్ల వాళ్ల కోర్కెలు ఎండమావులైనాయి.

ఓమాటు గోపాలం కలకత్తా చూడటానికి బయలుదేరేడు, వాళ్ల చిన్నన్నగారు కలకత్తాలో ఉద్యోగం చేస్తూన్నందువల్ల, వాళ్ల చిన్నాన్నగారికైనా ఒక్కత్తే ఆడపిల్ల. పేరు గిరిజ. ఆ అమ్మాయీ బి. ఎస్ సి ఆనర్స్ చదువుతోంది. ఆ అమ్మాయి మినహాయించి అతనికి ఆటపాటల్లో కాలక్షేపం ఖబుర్లలో అతనికి అక్కడ తోడునీడ ఎవ్వరూ లేరు. అంతమంది జనుల్లోనూ ఒంటరితనం ఫీల్ అయ్యేవాడు. గిరిజ క్లాసులకు వెళ్ళినప్పుడల్లా ఇతనూ ఒక్కడే ఆ కలకత్తాలో

ఏదో ఒక భాగాన్ని చూచి వచ్చేవాడు.

ఆవేళ డల్హౌసీ స్క్వేర్ లో బస్సు ఎక్కేడు. ఆగుతూ తూగుతూ నిద్రమత్తుగా పోతున్నది సిటీబస్సు మామూలుగా. జనం అట్టే లేకపోయినా గోపాలరావు ప్రక్కన మాత్రమే ఒక్క సీటు కాళీగా ఉంది. ఎక్కడ తను దిగవలసిన "స్టాప్" దాటిపోతోందోనని అతను ఎంతో ఆత్రుతగా కిటికీలోనించి బయటికిచూస్తూ కనిపించిన ఇంగ్లీషు పేర్లను చదువుకొంటున్నాడు. బస్సు ఆగింది. ఆగడంతరవాయి ఒకమ్మాయి చటుక్కున చేతులో రికార్డుబుక్కులతోటి లోపలికి వచ్చింది. ఇటూ అటూ చూసి ఎక్కడా చోటులేకపోవడంచేత ఆ అమ్మాయి రావు ప్రక్కనే వచ్చికూర్చుంది. సాధారణంగా కలకత్తాలో అమ్మాయిలు అబ్బాయిల ప్రక్కన కూర్చోరు.

ఆ అమ్మాయి అలా కూర్చోవడంలో చేతులోఉన్న రికార్డుబుక్కు జారి గోపాలరావు కాలిమీదపడింది. "ఐ యామ్ సారీ" అన్నది రికార్డుబుక్కు తీసుకుంటూ. అలవాటుచొప్పున "ఫరవా లేదు లెండి" అనేసి "ఇట్ డజ్ నాట్ మేటర్" అన్నాడు తను ఉన్న ఊరు కలకత్తా కదా అని తెలుసుకొని కంగారుగా. అసలే ఆడపిల్లలంటే భయం. అందులోను ఆ అమ్మాయి (అసలే గడుసు పిల్లలా ఉంది) తనకు తాను స్వతంత్రించి తనపక్కన వచ్చి కూర్చుంది (పాడు గొడవ), తను తెలుగులో జవాబు చెప్పేడు. (ఎరక్కపోయి) ఏమవుతుందో ఏమో! (ఏమయితే నేం? రోటిలో తలదూర్చి రోకటి పోటుకు వెరవరాదు) అసలే బెంగాలీ పిల్లలు పెంకి ఘటాలంటారు.

(తనుమాత్రం తక్కువా ఏమిటి? పదహారణాల తెలుగుబిడ్డ)

"ఓ! మీరూ తెలుగువారన్నమాట!" అన్నది ఆ అమ్మాయి పుస్తకాలు సర్దుకుంటూ. ఊరుకాని ఊళ్ళో స్థలం కాని స్థలంలో జనం కాని జనంలో తెలుగుమాట వినరావడంతో అనుకోకుండా ఆప్యాయత, ఏదో కొంత ధైర్యం, ఎందుకో తెలియని సంతోషం కలిగాయి ఇరువైనాలుగేళ్ళ గోపాలరావుకి.

"మీరేమీ అనుకోకపోతే కాలీఘాట్ దగ్గర నాకు కొంచెం చెబుతారా? నాకు ఈ రూటే కొంచెం క్రొత్త" అన్నాడు రావు తనకు ఆ ఊరు తెలియదని చెప్పకోడానికి సాహసపడుతూ.

"నేనూ అంతవరకే వెడుతున్నానండి. అదే స్టాప్‌లో దిగుతాను" కొంతసేపు మాటలు లేవు, ఎస్ప్లనేడ్, విక్టోరియా మెమోరియల్, చౌరంగీరోడ్ అన్నీ దాటి పోతున్నాయి. కాలీఘాట్ సమీపిస్తోంది. ఆ అమ్మాయి లేచి నిలబడింది. రావు అనుసరించేడు, అనుసరణ అద్భుతమైన తెలుగువాళ్ళ అలవాటు కాబట్టి, వాళ్ళు మాట్లాడుకున్న భాష అర్థంకాక వాళ్ళవైపే చూస్తున్నారు అయోమయంగా ఆ బెంగాలీ బాబులూ, ఛోక్రీలూ.

బస్సు దిగి "థ్యాంక్స్" అన్నాడు గోపాలం ఆమె వైపు కన్నుకొనలనుంచి కొంచెం ధైర్యంగా చూస్తు. "ఇక్కడనుంచి మీ యింటికి దారి తెలుసుగా!" ఎగతాళిగానో నిజంగానో తెలియకుండా ఆ అమ్మాయి అడిగింది.

"తెలుసు లెండి" గోపాలరావులో ఇంకా పూర్తిగా బిడియం కరిగిపోలేదు. ఈ ఇరువయ్యోశతాబ్దంలోని పందొమ్మిదవ శతాబ్దపు మనిషిని చూసి తన దారిన చక్కాపోయింది ఆ అమ్మాయి నవ్వుకుంటూ.

* * *

ఆ వేళ ఆదివారం. ఊరికి దూరంగా ఉన్న బొటానికల్ గార్డెన్స్‌ను చూపించటానికి గోపాలరావుని తీసుకుని బయలుదేరింది గిరిజ. పచ్చని చెట్లు, చిరువెచ్చనిఎండ ఆహ్లాదకరమైన వాతావరణం. చూస్తూ చూస్తూ ఉండగానే ఆకాశం నల్లబడకుండానే ఉన్న పాటున హోరున వర్షం కురవడం మొదలెట్టింది. ఆ పరిసరాల్లోఉన్న జనమంతా ఉన్నపాటున మరో ఆలోచన లేకుండా ఆ గార్డెన్స్‌కు దగ్గరలోనే ఓ చిన్న అతిచిన్న హోటలులో దూరేరు.

గిరిజ ఉన్నట్టుండి "ఏమే రాధా! ఇలా వచ్చావు?" అన్నది దగ్గర్లోనే ఉన్న ఓ అమ్మాయితోటి.

"ఏమీలేదు. స్పెసిమెన్స్ కలెక్టుచెయ్య డానికి వచ్చాను" అన్నది గోపాలంవైపు క గుర్తించనట్లుగా చూస్తూ రాధ.

"ఈయన మా అన్నాయ్! అంటే మ పెదనాన్నగారి పెద్దబ్బాయి, గోపాలరావు ఎమ్. ఏ ప్యాసయ్యాడు. బుద్ధిమంతుడు" అన్నది రాధతో.

గోపాలంవైపు తిరిగి "నా స్నేహి రాలు. రాధ, బి. ఎస్. సి ఆనర్సు చదు తోంది. డబ్బున్న వాళ్ళమ్మాయి" అన్న వాళ్ళిద్దర్నీ నవ్వుతూ ఒకరికొకరికి పరిచయం చేసూ.

"వీరిని చూడటమైతే ఇదివరకే చూశాన చాలాసేపు మాట్లాడేను కూడానూ. అయి పరిచయంమాత్రం మాటలతో నే పోయింది. ఏ హాపీ మీటింగ్" అంట రాధ బస్సులో జరిగినదంతా చెప్పిం అంతటితో ఊరుకోకుండా ఆరణగొ ధ్వనిలోనే గిరిజనీ, రావునీ తన స్నేహి రాళ్ళు అందరికీ పరిచయం చేసింది. చయం కావడమే తడవున, గిరిజ, రాధ లిన అందంగా మేకప్ చేసుకున్న ఆ అమ యిలూ పోలార్ కుక్కర్ నిగురించి సిలక్ నెక్లేస్ గురించి, నైలాన్ చీరల్ని గురిం అప్సర చెప్పుల్ని గురించి, ఇడెను పాత్ర గురించీ కాయాసుబ్బలక్ష్మల డాను గురించి, కలగాపులగంగా మాటాడుకోవ ప్రారంభించేరు; మధ్యమధ్యలో ఏవో సై విషయాలు. రావుకి మాట్లాడడానికి ఎక్క అవకాశంలేదు. ఒక వేళ అవకాశం వచ్చి


ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను.నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం

చింతలూరు

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా

ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు. ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సామ్‌గంజ్ పాత పోలీసుస్టేషను ఎదుట.

# ★ సరికొత్త పాతకథ ★

ందరుకు చేసుటపోసి తనను కొనట్టు ఊరు
చేశాడు. ఇది కనిపెట్టి రాధ అందంగా
ర్స్యతూ "సారీ! ఈ విషయాలంటే మీకు
ంటరెస్టు లేనట్టుంది. గోపాలం జవాబు చెప్ప
డు. వర్షం తగ్గిపోయినా ఇంటి కప్పుమీది
ండి క్రిందికి పడుతూన్న నీటి ధారను
ాస్తున్నట్టుగా నిల్చున్నాడు. రాధ ఊరు
కుండా "పోనీ మీరు రాకూడదూ? మీరూ
చూసినట్టు ఉంటుంది. మాకు కంపెనీ కూడా
ఉంటుంది." అని ప్రశ్నించింది. గిరిజ
వెంటనే వాళ్ళతో పోవడానికి ఒప్పుకుంది.
గోపాలం మాత్రం మనస్సులో గిరిజను ఓ
అరనిమిషంసేపు తిట్టుకున్నాడు.

అమ్మాయిలందరూ ఆడుతూ పాడుతూ అభి
సారికల్లా, మందయానల్లా ఒక్కొక్క
చెట్టే చూసుకుంటూ పోతున్నారు. రావు
మాత్రం ఏదో చూపుకి వింతరకం చెట్టు
లాంటిది కన్పిస్తే ఆసక్తి కనబరుస్తున్నాడు.
అంతమంది అందమైన అమ్మాయిలు తెల్లని
పావుల్లా అక్కడ ఉన్నా రాధ అన్న
దొక్కంద మాత్రమే అతని చూపును అప్పు
డప్పుడు ఆకర్షిస్తున్నది.

"మీరు అన్నట్టు ఆర్ట్సు వారుకదూ?
మీకు ఈ విషయాలు అంత ఇంటరెస్టింగ్ గా
ఉండవు. నాకు తెలుసు. కాని ఇవి మాకు
మాత్రం చాలా ఇంటరెస్టింగ్ స్పెసిమెన్స్"
అన్నది రాధ గోపాలంవైపు చూస్తూ.

చిన్న నవ్వునవ్వి "అవునండి" అని
మాత్రం అనగలిగేడు రావు. బొటానికల్
గార్డెన్స్ దర్శన ప్రదర్శనం సఫలమైన తర
వాత అందరూ కలిసి సరాసరా స్పెషల్ వరకూ
బస్సులో వచ్చేరు. అక్కడనించి ఎవరికి వారే
దూర్గ్గి తీరే అయ్యేరు. గోపాలం, రాధ ఒక
ప్రక్క గిరిజ మరొక ప్రక్కన కూర్చుని
ఒకే బస్సులో మళ్ళీ ఎక్కారు, తిరుగు
ప్రయాణంలో. స్టాప్‌లో దిగుతూన్నప్పుడు
"ఏమిటోయ్! పూర్తిగా రావడం మానే
రావు? వస్తూ ఉండు" అన్నది రాధతో
గిరిజ.

"అబ్బబ్బ! ఈపాడు పరీక్షలు కాదు
కాని బొత్తిగా ప్రాణాలకు తీరిక తక్కు
వయి పోయిందోయ్. నెక్స్టు వీక్‌లో
వస్తాలే. ఓ! ఏమండీ రావుగారూ వెళ్ళి
రానా?" అంటూ వెళ్ళిపోయింది రాధ.

ఆమె అటు వెళ్ళటంచూసి "ఒరేయ్!
గిరీ—ఆ అమ్మాయి యెవరూ? స్మార్ట్‌గా
ఉంది" అన్నాడు గోపాలం గిరిజతోటి.

అలా ఎందుకు అడిగేడో ఆలోచించటం
గిరిజకు అనవసరమయింది. తేలికగా నవ్వేసి
"కాదురా అన్నాయ్! వీళ్ళది కాకినాడ
రాధా వాళ్ల నాన్నగారికి ఈ ఊరు ట్రాన్స్
ఫర్ అయింది: అప్పటినుంచీ సెలవులకు
మాత్రం మన ప్రాంతాలకు వస్తుంటారు మన
వాళ్ళరా!" అన్నది.

ఆతరువాత చెప్పినట్టుగానే రాధమ్మ గిరిజ
ఇంటికి వచ్చింది. మాట్లాడుతూన్నంత
సేపూ కిటికీలవైపు, గుమ్మంవైపు, వీధివైపు
అటూఇటూ చూస్తూనేఉంది. వెళ్లిపోతూ
వెళ్ళిపోతూ "మీ అన్నయ్య వెళ్ళిపోయినా
డేమిటే? గిరిజా" అని అడిగింది.

"అవునే, నిన్న మెయిలుకే వెళ్లాడు.
మెద్రాసులో ఆల్ ఇండియా హార్డ్‌కోర్ట్
టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ ఉన్నాయట.
వెంటనే రమ్మని ఫోన్ కాల్ వచ్చింది.
వంట్లో బాగాలేకపోయినా వెళ్ళాడేవాడు"
అన్నది గిరిజ.

రాధ కొంచెం ఏదోలా ఉన్నట్టు కని
పెట్టింది. "ఊహుం" అంటూఅటుసేపు తిరిగి
నవ్వుకుంది.

* * *

ఎండాకాలం సెలవులు. ఒకరోజు గిరిజకు
ఒకఉత్తరం వచ్చింది రాధ దగ్గర్నుంచి.
తన వివాహం నిశ్చయమైందనీ ముహూర్తం
పెట్టగానే ఇంకొక ఉత్తరం వ్రాస్తాననీ...
పెళ్లికొడుకు నుగురించి మాత్రం ఏమీ
వ్రాయలేదు.

* * *

"ఏమండీ! ఎంతోమందికి యెన్నో వంకలు
పెట్టి వద్దన్న మీరు నన్ను చేసుకోవడానికి
అంత సులభంగా యేలా ఒప్పుకున్నారండీ?"

"షేక్స్పియర్ యేమని చెప్పాడో
తెలుసా? ప్రేమించిన ప్రతీవాడూ మొదటి
చూపులోనే ప్రేమించలేదూ?" అన్నాడు

"అంటే మొదటిచూపులోనే ప్రేమలో
పడ్డారన్నమాట." ఇంతలో వాళ్లతో
చనవుగాతిరిగే రామశాస్త్రి లోపలికివస్తూ
"ఎవరండోయ్! మొదటి చూపుల్లోనే
ప్రణయంలోపడ్డది?" అన్నాడు నవ్వుతూ.

"ఇంకెవరూ? ఈయనే..."

"ఇంత డానికేరా శ్రీనివాసాన్ని అప్పుడు
అలా అన్నావు?"

"ఎవరు ఎవర్ని ఏమన్నారేమిటండీ?"
అన్నది రాధ సాకూతంగా.

శ్రీనివాసం పెళ్ళివిషయం దానిమీద
గోపాలం ఎగతాళి చెయ్యటం రామశాస్త్రి
అంతా చక్కగా వివరించాడు.

"నేను మా అమ్మానాన్నా చెప్పినట్టే
విన్నాను."

"అవునులెండి. నాకోసం మీకువచ్చిన
అమ్మాయిని మీరు చూసేలా చేసారు. అంతే"
అన్నది రాధ.

శాస్త్రికి అర్థంకాక తెల్లమొహం వేశాడు.

"మీకు తెలీదులెండి. మాపెళ్ళికి కారణం
మా ఆడపడుచు గిరిజ. వాళ్ల నాన్నగారి చేత
మా నాన్నగారికి ఉత్తరం వ్రాయించింది.
క్రిందటి వేసవికి నా ఆనర్సు పూర్తి కూడా
అయిపోవటంతో మా నాన్నగారు కూడా
నాపెళ్లికి తొందరపడ్డారు." అన్నది రాధ
ముక్తసరిగా. ఇంకా ఎంతో చెప్పవలసినది
చెప్పటానికి సిగ్గుపడుతూన్నట్టుగా గోపా
లానికి అంతా అర్థమయి సిగ్గుపడ్డాడు. ఇంతకీ
రామశాస్త్రికి మాత్రం వాళ్ళిద్దరిది ప్రణయ
వివాహం అవునో కాదో అర్థంకాలేదు... ★


Price 3 as. (19 NP.) each

1. A Short Book of Idioms & Phrases.
2. Appropriate Prepositions.
3. Easy Steps to Parsing.
4. Easy Steps to Analysis.
5. Figures of Speech.
6. Summarising Poems.
7. A Short Book of Essays.
8. A Handy Letter-Writer.
9. A Little Book of Allusions.
10. Select Proverbs and Quotations.
11. A Short Book of Useful Information.
12. Do You Know?
13. Short Lives of the Great.
14. Inspiring Speeches.
15. A Guide to Debating.
16. Tips to Success

One set of the above sixteen books will be sent per Registered Book-Post on receipt of a money order for Rs. 4/-.

THIRD EDITION

LIFCO Key to Wren's Grammar .. Rs. 2.50
LIFCO Key to Wren & Martin's Composition .. Rs. 4.50
LIFCO Key to Wren & Martin's Grammar & Composition .. Rs. 5 50

* 504 పేజీలు
* ధర రు. 3.00
* పోస్టుద్వారా రు. 4.00

The Little Flower Co. (Lifco), adras-17; M. Damodaram & Co., ppah Bldgs., Madras-1; Venkatma & Co., Vijayawada & ranches, and Higginbothams, t. Rd, Madras-2 & Railway Stalls